THARANGALU DAILY NEWS
శనివారం, 22 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 21 తరంగాలు వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,వారి సతీమణి బీర్ల.ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన అధికారిక నివాసంలో వరలక్ష్మీ అమ్మవారిని నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు, అభిషేకాలు నిర్వహించి,రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రజలందరికీ బీర్ల అయిలయ్య శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సిరిసంపదలు,ఆనందం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం





**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 21( తరంగాలు) :** 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ ఆధ్వర్యంలో స్థానిక సూపర్ బజార్ ఏరియా అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, వారికి దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చిన్నారుల జీవితంలో విద్యాభ్యాసానికి తొలి అడుగు అంగన్వాడి కేంద్రాల నుంచే ప్రారంభమవుతుందని, చిన్న వయసులోనే విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, క్రమశిక్షణ వంటి మంచి అలవాట్లను అలవరచు కోవాలని సూచించారు. ప్రతి చిన్నారికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిం చేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అజ్మీర సక్కుబాయి, ఆశా వర్కర్ చెడుపాక కరుణ, స్థానిక కాంగ్రెస్ నాయకురాలు కొల్లపురి ఝాన్సీ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



ఇల్లందు, గుండాల, అల్లపల్లి సదస్సులో విద్యుత్ సమస్యలపై సదస్సు

ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 21 (తరంగాలు): ఇల్లందు కరెంట్ ఆఫీసులోని ఈఆర్ఓ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సేవా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీపీఎం జిల్లా నేత అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్‌కుమార్, మన్యం మోహన్‌రావు పాల్గొని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.సీఎస్‌పీ బస్తీ గ్రామపంచాయతీ పరిధిలోని దేవులపల్లి యాకయ్యనగర్‌లో గత ఎనిమిదేళ్లుగా గుడిసెలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న పేదలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. 21 పిట్ తిలక్‌నగర్ గ్రామపంచాయతీలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాలుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.లాల్ మహ్మద్ ప్రాంతంలో సింగిల్ వైర్ విద్యుత్ సరఫరాను తొలగించి త్రీ–ఫేజ్ విద్యుత్ ఏర్పాటు చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ మార్చి పెద్ద సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డు అవతల ఉన్న ఇళ్లకు విద్యుత్ సరఫరా కోసం ఎత్తైన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు, దూరంగా ఉన్న ఇళ్లకు కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ సంస్థ కొత్తగూడెం ఎస్‌ఈ స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సీపీఎం నాయకులు తెలిపారు.కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, ప్రజలు, పాత్రికేయులు, సీపీఎం పార్టీ శ్రేణులు గడ్డం వెంకన్న, వైకుంఠం, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు మరో ముందడుగు సేవాభావం,సామాజిక బాధ్యతకు ప్రతీకగా వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన ముద్దసాని





**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్చి ఆగస్టు 21 తరంగాలు** వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో గురువారం ఎస్సీ కాలనీలో ప్రజలు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న త్రాగునీటి ఇబ్బందులకు శాశ్వత పరిష్కార దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. కాలనీ ప్రజలకు సురక్షితమైన,శుద్ధమైన త్రాగునీటిని అందించాలనే సంకల్పంతో వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసి,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న శుద్ధమైన త్రాగునీటి కొరతను ప్రత్యక్షంగా గుర్తించి, ప్రజారోగ్య పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి, ఎటువంటి స్వార్థ ప్రయోజనాలను ఆశించకుండా తన స్వంత నిధులతో వాటర్ ఫిల్టర్‌కు అవసరమైన సమస్త సామగ్రిని సమకూర్చి, కాలనీ ప్రజల వినియోగార్థం అ ం ద ు బా ట ు లో కి తీసుకురావడం అభినందనీయం.

ప్రజా అవసరాన్ని ప్రభుత్వ యంత్రాంగం లేదా ఇతరులపై ఆధారపడకుండా స్వీయ ఆర్థిక సహకారంతో పరిష్కరించేందుకు ముందడుగు వేయడం ఆయన సేవా తత్పరతకు,మానవతా దృక్పథానికి,సామాజిక బాధ్యతా నిబద్ధతకు, ప్రజాహిత సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోంది.ఈ కార్యక్రమం కేవలం ఒక వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం మాత్రమే కాకుండా, ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి స్వచ్ఛందంగా స్పందించే సేవా స్ఫూర్తికి నిదర్శనం.

ఎస్సీ కాలనీ ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు విశేష చొరవ చూపి,స్వంత నిధులతో వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసిన ముద్దసాని కిరణ్ రెడ్డి కి కాలనీ వాసులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య,ఉప సర్పంచ్ షైక్ సైదుల్,వార్డు సభ్యులు పబ్బు వెంకటేష్,మచ్చ అండాలు,పబ్బు శిరీష బాలు,మచ్చ స్వామి సునీత,బిఆర్ యెస్ పార్టీ అధ్యక్షులు భీమనబోయిన బిక్షపతి,మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య,మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి,మాజీ ఉప సర్పంచ్ భీమనబోయిన నర్సింహా,పాల సెంటర్ చైర్మన్ అమిరిశెట్టి శ్రీను,పాల సంఘం డైరెక్టర్లు జడిగే మల్లయ్య,సింగం మహేష్,జడిగే గోపాల్,మాజీ పాల సంఘం చైర్మన్ పబ్బు సత్తయ్య,మాజీ పాల సంఘం చైర్మన్ మద్ది పాండు రెడ్డి,మాజీ పాల సంఘం చైర్మన్ మర్ల నర్సింహా, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు కాలనీ ప్రజలు,మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సీపీ





మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శుక్రవారం సందర్శించారు. ఉదయం శిక్షణ కేంద్రానికి చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు శిక్షణ కేంద్రం అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ అంశాలపై శిక్షణ పొందేందుకు వచ్చే పోలీస్ అధికారులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, తరగతి గదులను పరిశీలించి, కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఆర్‌ఐ సింహాచలం శ్రీనివాస్, ఆర్ఎస్ఐ రవితేజతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్టు నిర్మాణం




భూమి పూజ, ట్రస్టు బోర్డు అధ్యక్షులు శ్రీ నేతి రఘుపతి

**నల్గొండ– ఆగస్టు 21,తరంగాలు :**
శక్రవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక ఎన్ఆర్ఎస్ గార్డెన్స్ సమీపంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్టు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం ట్రస్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ నేతి రఘుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు తాము సహకరిస్తామని తెలియజేశారు నల్గొండ జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కుల బంధువులు అందరూ ఈ భవన నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే చదువుకునే విద్యార్థుల కోసం హాస్టల్ సదుపాయం కల్పిస్తామని అన్నారు .తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపు ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ హోదాలో ఉన్న రాజకీయ నాయకుల నుండి ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి తోకల వెంకటకృష్ణ కోశాధికారి నేతి ఉమామహేశ్వర్, గౌరవ అధ్యక్షులు కాటం సునీల్ ఉపాధ్యక్షులు మేకల వెంకన్న సహాయ కార్యదర్శి రామగిరి వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్యులు కంచనపల్లి జవహర్ లాల్ టీఎంకజఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తూడి సుధాకర్ ,వసంతరావు పంతులు శ్రీనివాస్ ప్రవీణ్ పజ్జూరి గిరి తదితరులు పాల్గొన్నారు



# పంటల సాగుకు ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల





- పాకాల సరస్సు నీటికి ప్రత్యేక పూజలు చేసి నీరు విడుదల చేసిన
- ఏఎంసి వైస్ చైర్మన్ - శాఖమూరి హరిబాబు
- పిఏసిఎస్ చైర్మన్- వల్లె శ్రీను
- ఆత్మ డివిజన్ చైర్మన్-యడ్ల బిక్షం రెడ్డి

**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు :21( తరంగాలు)**

నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని పాకాల ఆయకట్టు రైతుల పంటల సాగునీటి కొరకు ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, పిఏసిఎస్ చైర్మన్ వల్లె శ్రీను, ఆత్మ డివిజన్ చైర్మన్ యడ్ల బిక్షం రెడ్డి పాకాల తూము గేట్లు ఎత్తి పాకాల జలాలకు ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రామప్ప చెరువు వద్ద పాకాల -రంగాయ లిఫ్ట్ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను పాకాల చెరువుకు తరలిస్తూ నేటికి నీరు నిల్వ 19:5 ఫీట్లు కాగా శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆయకట్టు రైతుల కోరిక మేరకు రైతులతో చర్చించి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో చర్చించి పాకాల సాగునీటిని ఆయకట్టు రైతులకు విడుదల చేయవలసిందిగా కోరగా ప్రత్యేక జీవో ద్వారా పాకాల సరస్సు నీటిని విడుదల చేయడం జరిగిందని, ఇట్టి సాగునీటిని రైతులు పొదుపుగా వాడుకొని పంటలు పండించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల సీనియర్ నాయకులు , మండవ శివ ప్రసాదరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, సొసైటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## దొడ్డ శేషు మరణం యాదవ్ సంఘానికి తీరని లోటు

- -భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 21, ( తరంగాలు): అఖిల భారత యాదవ్ మహాసభ మాజీ ఖమ్మం నగర అధ్యక్షులు, పెయింటింగ్ వర్కర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ నాయకులు దొడ్డ శేషు యాదవ్ మరణం యాదవ సంఘానికి తీరని లోటని, వారు లేని స్థానం పూడ్చలేనిదని, డిసిసిబి డైరెక్టర్, అఖిలభారత యాదవ్ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి అనారోగ్యంతో దొడ్డ శేషు యాదవ్ మరణించిన వార్త తెలుసుకున్న యాదవ సంఘం నాయకులతో పాటు మల్లి బాబు యాదవ్ ఖమ్మంలోని వారి స్వగృహానికి చేరుకొని శేషు యాదవ్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజే శారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, అఖిల భారత యాదవ్ మహా సభ సీనియర్ నాయకులు కనక బండి పాండురాజు, కీర్తిశేషులుమీగడ కన్నయ్య, అమరబోయిన సైదయ్య సారు, బోళ్ళ వెంకటేశ్వర్లు, గడ్డం మల్లికార్జునరావు లాంటి నాయకులతో ఖమ్మం పట్టణంలో యాదవ సంఘాన్ని బలోపేతం చేశారని, అదేవిధంగా పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ నాయకులు చంద్రకాని రమ ణ,42వ డివిజన్ నాయ కులు తోడేటి లింగరాజు,కోడి లింగ య్య, దొడ్డ సురేష్ దొడ్డ నరసింహారావు తుపాకుల వెంకన్న,జె.శ్రీను,ఏ . గురు మూర్తి, ఎస్. వెంకన్న, కొండయ్యయాదవ్, దొడ్డ శ్రీను,దొడ్డ రమేష్, వల్లపు వీరయ్య జి లక్ష్మణ్, ఎండి ముజాయుద్దీన్, నయీమ్ మరియు యాదవ సంఘం నాయకులు, పెయింటింగ్ వర్కర్స్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతపై ఎంపీడీవో, ఎంపిఓ ఆకస్మిక తనిఖీ





- విధులకు గైర్హాజరైన కార్యదర్శి కి మెమో జారీ చేసిన ఎంపీడీవో- అద్వైత

**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:21( తరంగాలు)**

ఖానాపురం మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో మండల అభివృద్ధి అధికారి అద్వైత గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలం పరిధిలోని నాజీ తండా గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామ పంచాయితీ పరిపాలన, వివిధ అభివృద్ధి పనులను ఎంపీడీవో అద్వైత, ఎంపీఓ సునీల్ కుమార్ రాజ్, గ్రామ సర్పంచ్ జ్యోతి తో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించి, తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ విధులకు గైర్హాజరుగా ఉన్నట్లు గుర్తించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో పాటు బాధ్యతారహితంగా వ్యవహారించినందుకు కార్యదర్శికి మెమో జారీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ పరిసరాలు, పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు సరిగా లేక పోవడాన్ని గుర్తించారు. డంపింగ్ యార్డ్ సమీపంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రతిరోజు అన్ని తండాలు, వార్డుల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీలా శుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం నాజీ తండా పల్లె ప్రకృతి వనం, నర్సరీ మరియు తడి- పొడి చెత్త వేరు చేసే షెడ్ ను అధికారులు సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీలో మొక్కల సంరక్షణ, నీటి సరఫరా మరియు నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చెత్తను తడి- పొడి వ్యర్థాలుగా సక్రమంగా వేరుచేసి వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల భవనంలోకి మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి తండా, ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచడం గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజల సమిష్టి బాధ్యత అని తెలిపారు. గ్రామంలో ఎక్కడ మురుగునీరు నిల్వ ఉండకుండా, కాలువల్లో కూడికలు లేకుండా చర్యలు చేపట్టాలని, వర్షాకాలంలో నీరు నిలువ ఉండడం వలన సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విధుల పట్ల బాధ్యతా రాహిత్యం, పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం పునరావృతమైతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.

## ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని కొనసాగుతున్న ఆమరణ దీక్ష



**ఇల్లందు ప్రతినిధి, ఆగస్ట్ 21, ( తరంగాలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ పాఠశాలలో మూడు రోజులుగా రెండు సామాజిక వర్గ విభేదాలతో నిరసన కార్యక్రమాలు కాస్త ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చుంచు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష గా మారింది.

అన్ని సంస్కృతలను గౌరవిస్తూ విద్యార్థులకు బోధన చేయాల్సిన ఉపాధ్యాయులే జాతి వివక్ష చూపిస్తూ ఒక సామాజిక వర్గానికి సంబంధించిన వేడుకను నిర్వహించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను పట్టించుకోని అధికారులు ఉండడం వలన ఈ పరిస్థితి వచ్చిందని ఆదివాసీల విద్యార్థులకు విద్యాబోధన ఉద్యోగ అవకాశాలు కల్పించే లా కృషి చేయాలన్నారు.. పాఠశాలలో తీజ్ పండుగ వేడుకలను ఒక రోజు కాకుం డా5 రోజులు నిర్వహించడం పట్ల స్థానిక సర్పంచ్ రాధా అభ్యంతరం వ్యక్తం చేశారు. పాఠశాలలోనూ ఆహారం విషయంలో ఆదివాసీలకు ఒక తీరున మరో సామాజిక వర్గానికి మరో తీరున అందిస్తున్నారని ఇక్కడ పనిచేస్తున్న ఆదివాసి ఉపాధ్యాయుల పట్ల కూడా వివక్షతో వ్యవహరిస్తున్నార న్నారు. మంత్రి సీతక్క, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆదివాసీ నాయకులు సమస్యను పరిశీలించేందుకు పాఠశాలకు రావాలన్నారు. ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నేతలు,గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## షాపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం బాలవికాస ఫౌండేషన్

**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 21, (తరంగాలు):**మండలం లోని షాపెల్లి గ్రామంలో బాలవికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో మినీ గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలవికాస పౌండేషన్ వారు మాట్లాడుతూ షాపెల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వారు చెప్పడం జరిగింది.ఇందులో భాగంగా 25-8-2026 రోజున గ్రామంలో పెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహించి కమిటీలు వేయడం జరుగుతుందని ఆ కమిటీల ద్వారా గ్రామాన్ని అన్ని విధాల తీర్చిదిద్దుతామని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమతా రాజు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి చలపతి, వివిధ పార్టీల నాయకులు,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



THARANGALU DAILY NEWS
శనివారం, 22 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# సేవకు చిరునామా..వాక్ ఫౌండేషన్






సేవే లక్ష్యంగా .. 'వాక్' పయనం

నిరుపేదలకు చేయూత.. విద్యార్థులకు ప్రోత్సాహం.. ఆపదలో ఆర్థిక సాయం

పేదల కన్నీరు తుడుస్తూ..చేయూతనందిచడంలో 'వాక్' ప్రత్యేకత

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వాక్ ఫౌండేషన్

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 21,తరంగాలు : నిరుపేదలకు చేయూత.. విద్యార్థులకు ప్రోత్సాహం.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక భరోసాను అందిస్తూ పేద విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తూ వాక్ ఫౌండేషన్ మానవత్వానికి చిరునామాగా నిలుస్తోంది.ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, చదువుకు దూరం కాకుండా విద్యార్థులను ప్రోత్సహిస్తూ డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో వాక్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు పలువురి హృదయాలను తాకుతున్నాయి."సాయం చిన్నదైనా.. అది ఒక కుటుంబానికి పెద్ద భరోసా" అనే భావనతో సాగుతున్న ఈ సేవా కార్యక్రమాలు నిరుపేదల జీవితాల్లో ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయి.

వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ కొత్తవాడకు చెందిన బీజేపీ సీనియర్ కార్యకర్త గాజర్ల విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కష్టాల్లో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.విజయ్ కుమార్తె గాజర్ల దేవన్ష చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా వాక్ ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిదంగా వరంగల్, కరీమాబాద్, 39వ డివిజన్ (ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతానికి) చెందిన వరంగల్ వారియర్ క్రికెట్ ప్లేయర్ విశ్వనాథ్ వైష్ణవ్ గత నెలలో హైదరాబాద్ లోని ఎల్.బి స్టేడియం లో ప్రాక్టీస్ చేసి బయటకు వేస్తున్న సమయంలో రోడ్ ఆక్సిడెంట్ వలన సుమారుగా 20 రోజులు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి వాక్ ఫౌండేషన్ ద్వారా రూ.8 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు అందించడం, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న డాక్టర్ వన్నాల వెంకటరమణను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు ప్రతినెలా బియ్యం పంపిణీ, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ, పేద విద్యార్థుల స్కూల్ ఫీజుల కోసం ఆర్థిక సహాయం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం.. పేద కుటుంబాలకు చేయూత.. ఆరోగ్య సేవలకు భరోసా అనే లక్ష్యంతో వాక్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. రాజకీయాలకు అతీతంగా అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంద్రాతి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు విప్ప సుధాకర్, సీతా నాగరాజు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వావిలాల శోభారాణి, మహిళా మోర్చా నాయకురాలు గాజర్ల సుశీల, కె.మౌనిక,గిర్మాజిపేట మండల అధ్యక్షుడు సీతానగరాజు , సీనియర్ నాయకులు ఆకుతోట రాజేందర్ , శివ, పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ అందించడమే లక్ష్యం





## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ- ఆగస్టు 21,తరంగాలు** :ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం, లోక్యతండ గ్రామాన్ని సందర్శించి ఇంటింటా కాలినడకన తిరుగుతూ గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ సమస్యలు, ముఖ్యంగా ఎస్ సి,ఎస్టీ వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.గ్రామ పర్యటనలో ముందుగా దాస్ అనే రైతును కలెక్టర్ పలకరిస్తూ ఎంత భూమిలో పంట సాగు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఒక ఎకరం భూమిలో సాగు చేస్తున్నట్లు రైతు తెలపగా, మరో ఎకరంలో కందులు వంటి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. వర్షపాతం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు.గ్రామానికి చెందిన మరో వ్యక్తి తనకు పింఛన్ రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిశీలించి పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం గ్రామంలో 43 పింఛన్లు ఉండగా అదనంగా మరో 13 పింఛన్లు మంజూరు చేయనున్నట్లు, తెలిపారు.గ్రామంలో మంచినీటి సమస్యను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సుమారు 40 కుటుంబాలకు నల్లా కనెక్షన్లు లేవని తెలిపారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి నీటి సరఫరా లైన్‌ను పరిశీలించి ఓహెచ్ఎస్ఆర్‌కు కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి నీటి సమస్యను తెలుసుకున్న ఆయన, ప్రతి కుటుంబం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టాలని ఎంపీడీవోను ఆదేశించారు.గుడిసెలో నివసిస్తున్న ధనావత్ కృష్ణకుమారి ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలపగా, కలెక్టర్ వెంటనే ఆన్‌లైన్‌లో వివరాలను పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించామని తెలిపారు. గ్రామంలో అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు రెండు డ్రైనేజీ పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీలో తీర్మానం చేసుకుని పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు సోమవారం నుండి యూనిఫారాలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామంలో వీవో భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన స్థలాలను ఆర్డీవో సర్వే చేసి పనులు ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీల్లో వేయవద్దని, పారిశుద్ధ్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో పాటించే పరిశుభ్రత భావితరాలకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ గ్రామంలోని పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, కిచెన్ షెడ్ నిర్మాణం, పెయింటింగ్ పనులకు అంచనాలు సిద్ధం చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. ఆశా కార్యకర్తలను కలిసి పిల్లలందరికీ అన్ని రకాల టీకాలు వేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.గ్రామ పర్యటనలో చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తు ఏ తరగతి చదువుతున్నారు చదువు ఎలా సాగుతోంది అని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ పర్యటనలో ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ జి .ప్రమీల, ఎంపీడీవో విజయ కుమారి,సర్పంచ్ జ్యోతి కాంతారావు, కార్యదర్శి నాగరాజు, ఎస్టి సంగం శ్రీనివాస్ నాయక్, కాంతారావు, గ్రామస్తులు ఉన్నారు.జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ నల్గొండ.

# అక్రమంగా ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్లను పట్టివేత

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 21 తరంగాలు** వలిగొండ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా,శుక్రవారం అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ రెండు ఘటనలకు సంబంధించి వేర్వేరుగా కేసులు నమోదు చేసి,సంబంధిత ట్రాక్టర్ డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు చేపట్టారు.మొదటి ఘటనలో, ట్రాక్టర్ నంబర్ యూ30యూ=7662లో మోటకొండూరు నుండి పులిగిల్ల గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ బోడసు ప్రవీణ్,ముత్యాలపల్లి గ్రామం,భువనగిరి మండలంను అదుపులోకి తీసుకుని,ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నెం.224/2026 నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రెండవ ఘటనలో, ట్రాక్టర్ నంబర్ ట్రా20యా=7704లో మూసీ నది నుండి సంగెం గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ షేక్ గౌస్, తండ్రి జహంగీర్‌ను అదుపులోకి తీసుకుని, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కూడా కేసు నెం.225/2026 నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకం,అక్రమ రవాణా మరియు అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుంది మరియు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసే వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో పాటు,సంబంధిత వ్యక్తులపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పోలీసులు హెచ్చరించారు.

# సర్పంచ్‌తో గ్రామ ప్రజలకు తప్పని తిప్పలు

- **కాపాడాల్సిన సర్పంచే ఇబ్బందులు పెడితే కాపాడేది ఎవరు**



**తొర్రూర్ తరంగాలు**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని కర్కాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తెచ్చుకున్న ఇసుక సీజ్ చేయించారని గ్రామస్తుల ఆవేదనతొర్రూరు మండలం కర్కార గ్రామంలో గ్రామ సర్పంచ్ తీరుపై కొందరు గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను నిర్మించుకునేందుకు ఇసుకను దశలవారీగా తెచ్చుకుని ఇళ్ల ముందు నిల్వ చేసుకుంటున్నామని, అయితే ఆ ఇసుకను గ్రామ సర్పంచ్ అధికారులకు సమాచారం అందించి సీజ్ చేయించారని వారు ఆరోపిస్తున్నారు.గ్రామంలో సుమారు 18 మంది ట్రాక్టర్ యజమానుల వద్ద ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5 వేల చొప్పున డబ్బులు తీసుకుని, గ్రామస్తులకు అవసరమైనంత ఇసుకను తరలించుకోవచ్చని, తమకు అనుమతి ఉందని చెప్పినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము డబ్బులు చెల్లించి ఇసుకను తెప్పించుకున్నామని, అనంతరం అదే ఇసుకను అధికారులకు సమాచారం ఇచ్చి సీజ్ చేయించడంతో తీవ్రంగా నష్టపోయామని వారు వాపోతున్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం తెచ్చుకున్న ఇసుక విషయంలోనే పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంటే, మరోవైపు ఇసుక విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులతో పేదలు ఇళ్ల నిర్మాణాలను కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక తెచ్చుకునే పేద ప్రజలకు అనవసర ఇబ్బందులు కలగకుండా స్పష్టమైన నిబంధనలు అమలు చేయాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పేదల ఇళ్ల నిర్మాణానికి ఇసుక అడ్డంకిగా మారకుండా అధికారులు వెంటనే స్పందించాలని కర్కార గ్రామస్తులు కోరుతున్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న సింగపురం ఇమ్మానియేల్ రాజ్



**స్టేషన్ ఘనపూర్, ఆగష్టు 21,(తరంగాలు )**:స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామానికి చెందిన మునిగల సుగుణమ్మ మరణించగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా తనయుడు యువనాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ మృతురాలి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంతిమయాత్రల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక గారు,జనగాం జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య ,ధర్మసాగర్ మండల్ కోఆర్డినేటర్ బిక్షపతి , జనగామ జిల్లా కార్యదర్శి చాగంటి మని ,జిల్లా కార్యదర్శి తాటికొండ సంపత్ , చిల్పూర్ మండల్ ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కొన్నెల్ , వెంకటేశ్వర పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బట్టమేకల శివరాజు ,సీనియర్ నాయకులు రాజశేఖర్ యాదవ్,కొండాపూర్ నాగణేష్,సింగపురం ప్రతీష్ , నియోజకవర్గ నాయకులు పరామర్శించారు.



# ఓరుగల్లు జానపదాల స్వరాల ఝుల్లు



- కళా వైభవానికి కాకతీయ జాతర
- హనుమకొండలో 22, 23రెండు రోజుల పాటు జానపద కళల సందడి
- ఉత్సవ పోస్టర్ విడుదల చేసిన ఈగ మల్లేశం
- కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఈగ మల్లేశం పిలుపు

హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 21,తరంగాలు: ఓరుగల్లు కళా కీర్తికి మరో వేదిక సిద్ధమైందని,కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఈగ మల్లేశం పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ (వరంగల్) ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో "ఓరుగల్లు జానపదాల స్వరాల ఝుల్లు--కాకతీయ సకల కళల జాతర ఉత్సవాలు--2026" ఘనంగా నిర్వహించనున్నారు.ఈ ఉత్సవాలకు తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు, విశిష్ట కళా సేవ రత్న పురస్కార గ్రహీత, కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ఈగ మల్లేశం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడంతో పాటు ఓరుగల్లు సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇటువంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.ప్రజలు, కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని, ఓరుగల్లు కళా--సాంస్కృతిక ఘనకీర్తిని మరింతగా చాటిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఫిట్నెస్ లేని స్కూల్ బస్ ల తో పిల్లల భద్రతకు బాధ్యులు ఎవరు

- ఫిట్నెస్ లేని బస్సులు తొర్రూరు రోడ్ల పై పరుగులు.
- పిల్లల తో ఉన్న బస్ రథ చక్రం ఊడి పోవడం.
- పిల్లల కు తప్పిన పెను ప్రమాదం.
- నిద్ర పోతున్న ఆర్ టి ఏ ,విద్యా శాఖ అధికారులు.
- పిల్లల రక్షణ ఎవరి బాధ్యత ది.



**తొర్రూర్ తరంగాలు.**

తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని కంటాయపాలెం రోడ్డులో గల సెంట్ సావియో పాఠశాలకు చెందిన ప్రైవేట్ బస్సు 30 మంది పిల్లలతో శుక్రవారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో అన్నారం రోడ్డులో వెళ్తుండగా బస్సు వెనక టైర్ ఊడిపోవడంతో బస్సులో ఉన్న 30 మంది పిల్లలు భయభ్రాంతులకు గురైభయానక,వాతావరణంలో సృష్టించింది. ఏమీ తెలియని వయసులో ఉన్న పది సంవత్సరాల లోపు పిల్లలు కావడంతో ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం ఏర్పడినది. పిల్లలకు ఏమీ కాకపోవడంతో ఒక్కసారిగా తొర్రూర్ మున్సిపల్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. బస్సు టైర్ ఊడి పోయే వరకు చూసుకోలేని డ్రైవర్ను పెట్టుకొని నడిపిస్తున్న స్కూల్ యాజమాన్యాము పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న ఆర్టిఏ అధికారులు కానీ విద్యాశాఖ అధికారులు కానీ చర్యలు ఏమాత్రం తీసుకోకపోవడం చర్చనీయాంశంతొర్రూర్ మున్సిపల్ పరిధిలో ఆర్యభట్ట, నలంద, లిటిల్ ఫ్లవర్, అభయాస్, సెయింట్ సావియో, పి ఎస్ ఆర్, సిద్ధార్థ, మొదలగు పాఠశాలల బస్సులతో తొర్రూర్ వరంగల్ హైవే రోడ్డు లింక్ రోడ్లు ఉదయం సాయంత్రం పిల్లలతో కిటకిటలాడుతూ ఆర్టీసీ లారీ టూవీలర్స్ నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రోడ్లలో ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతుంటే ఆర్టిఏ అధికారులు గానీ మండల విద్యాశాఖ అధికారి గాని, జిల్లా విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. పాఠశాలలపై తర్చు ఏదో ఒక సమస్యలు ఉన్నాయని పత్రిక ముఖంగా సమస్యలు తెలిపిన పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విద్యాశాఖ అధికారుల వల్ల ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయని నమ్మకం ప్రజలకు కలుగుతున్న ది. ఇప్పటికైనా పాఠశాలలపై స్కూల్ డ్రెస్సులు నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు టై లు పాఠశాల యాజమాన్యం వారే అమ్ముతున్నారనే సమాచారాన్ని విద్యార్థి సంఘాలు , విలేకరులు పత్రికా ముఖంగా ఎన్నిసార్లు తెలిపిన పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం ఆ శాఖ అధికారులకు పాఠశాల యాజమాన్యాల మధ్య లావాదేవీలు ఏమన్నా నడుస్తున్నాయా అనే కోణంలో జిల్లా రాష్ట్ర అధికారులు కానీ విద్యాశాఖ మంత్రి సి యం రేవంత్ రెడ్డి గాని నిష్పక్షపాత చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత





- దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.లి

**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 21,(తరంగాలు** ):మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన జఫర్ గడ్ మండలానికి సంబందించిన కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అత్యంత భద్రతా ప్రమాణాలతో జారీ చేసిన డిజిటల్ రేషన్ కార్డులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు పని గట్టుకొని నాపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఎక్కడో ఆదిలాబాద్ లో సంజీవ రెడ్డి అనే వ్యక్తికి ఇతర కాంగ్రెస్ నాయకులకు గొడవ జరిగితే అది కడియం శ్రీహరి పైనే జరిగింది అని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఇంత దుర్మార్గంగా అబద్ధపు వార్తలు చేయడం బిఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కొన్ని యూట్యూబ్ ఛానల్స్ కొని నెల జీతాలు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై సంబంధంలేని, సబ్జెక్ట్ లేని వార్తలతో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. నా 35ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ ఎవరి దగ్గర రూపాయి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా నిజాయితీగా పని చేసే వారినే ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా సన్న బియ్యం పంపిణి చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని చెప్పారు. తెలంగాణ చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 13వేల 800కోట్ల ఖర్చుతో కోటి 06లక్షల రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి ఒక్కరికి 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణి చెస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యున్నత భద్రతా ప్రమాణాలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా డిజిటల్ రేషన్ కార్డులను పంపిణి చేస్తుందని అన్నారు. ఈ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని బీజేపీ వాళ్ళు అంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సన్న బియ్యం పంపిణి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వేల కిట్ల ఖర్చుతో చేపట్టే కార్యక్రమానికి మోడీ ఫొటో ఎలా పెడతారని ప్రశ్నించారు. పేద ప్రజల కడుపు నింపాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఉంటే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణి చేయాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పక్షాన, రైతుల పక్షాన, మహిళల పక్షాన నిలబడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావు వైస్ చైర్మన్ నూకల ఐలయ్య వివిధ గ్రామాల సర్పంచులు, తహసీల్దార్ శ్రీనివాస్ , ఎంపిడివోదయాకర్ , ఏ ఆర్ ఐ దేవేందర్ నాయక్, ఆర్కే డైరెక్టర్లు ఎంపీటీసీ ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి, ఆగస్టు 21, తరంగాలు :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహ వేడుకలో పాల్గొన్నారు.రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్ కుమార్తె సాత్విక--శివకుమార్ వివాహం మడూర్‌లోని రెడ్డి కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మండల పార్టీ నాయకుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్తో పాటు చెవ్వు కాశీనాదం, కందికట్ల యాకయ్య, భాస్కర్, మునావత్ రవి, రఘునాయక్, నరసింహుల రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇనుప చువ్వల దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

- దొంగిలించిన ఇనుప చువ్వలు, ఆటో స్వాధీనం
- ఎన్కూరు ఎస్ ఐ పి.సంధ్య



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ఎన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇనుప చువ్వల దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను ఎన్కూరు పోలీసులు అరెస్టు చేశారు. ఎన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాచారం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలు దొంగతనం జరిగినట్లు ఆగస్టు 19.2026 మధ్యాహ్నం అందిన ఫిర్యాదు మేరకు ఎన్కూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.దర్యాప్తులో భాగంగా ఆగస్టు 21.2026 న దొంగిలించిన ఇనుప చువ్వలను ఆటోలో తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులను చింతల సాయి గణేష్ (22), బేతాలపాడు గ్రామం, కిల్లి వెంకటేష్ (25), స్వగ్రామం ఇబ్రాహింబాదు, శ్రీకాకుళం జిల్లాగా గుర్తించడం జరిగింది.నిందితుల వద్ద నుంచి దొంగిలించిన సుమారు 50 కిలోల ఇనుప చువ్వల ముక్కలు వాటిని తరలించేందుకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితులు నాచారం బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలను దొంగిలించినట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించి న దర్యాప్తు కొనసాగుతోంది.

# కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఆగస్టు 21**

పాల్వంచ మండలంలో నిర్మిస్తున్న కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతం చేసి డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. కళాశాలలో ప్రతి సంవత్సరం 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# ఎందుకలా మర్చిపోతున్నారు?!

'ఏమిటో ఈమధ్య అన్నీ మర్చిపోతున్నా...' యాభై దాటిన మహిళల్లో ఎక్కువమంది నుంచి వచ్చే మాట ఇది. మెనోపాజ్ అని సరిపెట్టుకుంటారే తప్ప చాలామంది దీన్నో సమస్యగానే గుర్తించరు. ఎందుకంటే మెనోపాజ్ దశలోనూ, ఆ తరవాత కూడా వేడి ఆవిర్లు, కుంగుబాటు, అలసట, ఆందోళన, మతిమరుపు, నిద్రపట్టకపోవడం... వంటి ఎన్నో సమస్యలు మహిళల్ని ఇబ్బందిపెడుతుంటాయి. హార్మోన్లలో మార్పులవల్ల ఇదంతా సహజమే అనుకుంటాం. అయితే అక్కడితోనే ఆగదు. దీని కారణంగా మెదడు నిర్మాణంలోనూ మార్పులొస్తున్నాయి అంటున్నారు నిపుణులు. మెనోపాజ్ వల్ల మెదడులోని అనేక ప్రాంతాల్లో గ్రే మ్యాటర్ తగ్గినట్లు పలువురు పరిశోధకులు గుర్తించారు. కొందరిలో మానసిక కుంగుబాటు, మతిమరుపు, నిద్రలేమి వంటివి ఎక్కువగా ఉండటానికి ప్రధాన కారణం ఇదే అంటున్నారు. అయితే మెనోపాజ్ లక్షణాల్ని తగ్గించుకునేందుకు కొందరు హార్మోన్ల థెరపీనీ ఆశ్రయిస్తుంటారు. అలా తీసుకున్నవాళ్ల మెదడు నిర్మాణంలో పెద్దగా మార్పు కనిపించలేదు. కానీ లక్షణాలు మరింత తీవ్రతరం కాలేదని పరిశోధనలో వెల్లడైంది. అంటే, మెదడు ఆరోగ్యంలో వచ్చే కీలకమైన ఈ మార్పు కారణంగానే వృద్ధాప్యంలో మగవాళ్లతో పోలిస్తే ఆడవాళ్లే ఎక్కువగా డిమెన్షియా, అల్జీమర్స్ బారిన పడుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. అయితే ముందునుంచీ ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామాలతో కొంతవరకూ ఈ సమస్యల్ని అధిగమించవచ్చు. అలాగే మహిళల్లో వచ్చే ఈ మార్పుల్ని గమనించి కుటుంబసభ్యులూ వాళ్లకు అండగా ఉంటే సమస్య తీవ్రతని తగ్గించవచ్చని చెబుతున్నారు!

# మానుకోట గడ్డను

# “కాంగ్రెస్ అడ్డగా మార్చాలి”





- నూతన అధ్యక్షుల సారథ్యంలో కాంగ్రెస్ జైత్యయాత్రకు సిద్ధం
- మానుకోటలో కాంగ్రెస్‌కు కార్యకర్తలే బలం
- గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టాలి
- సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- నూతన మండల అధ్యక్షులకు వేం నరేందర్‌రెడ్డి దిశానిర్దేశం
- వేం అన్న ను కలిసిన నూతన మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, ఏదళ్ల యాదవరెడ్డి, బైరు అశోక్ గౌడ్‌లు
- అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా... - కేసముద్రం మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్



**మహబూబాబాద్, ఆగస్టు 21 (తరంగాలు):** మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి మానుకోట గడ్డను కాంగ్రెస్ అడ్డాగా మార్చాలని రాజ్యసభ సభ్యుడు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి నూతన మండల అధ్యక్షులకు సూచించారు. కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చిలువేరు సమ్మయ్య గౌడ్, ఏదళ్ల యాదవరెడ్డి, బైరు అశోక్ గౌడ్‌లు శుక్రవారం వేం నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

### అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబాబాద్ జిల్లాకు వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని వేం నరేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌పై నమ్మకాన్ని మరింత పెంచాలని సూచించారు.

### గ్రూపు రాజకీయాలకు స్వస్తి

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. పార్టీని బలహీనపరిచే ప్రయత్నాలు, కుట్రలు ఎవరైనా చేస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీ, భూక్య ఉమా, భరత్ చందర్‌రెడ్డి తదితర నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ పార్టీని బలోపేతం చేయాలన్నారు.

### కార్యకర్తలకు అండగా నిలవాలి

పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవాలని వేం నరేందర్‌రెడ్డి సూచించారు. మానుకోటలో ఇతర పార్టీలకు అందనంతగా కాంగ్రెస్‌కు కార్యకర్తల బలం పెంచాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, బైరు అశోక్ గౌడ్, ఏదళ్ల యాదవరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షులు సైతం వేం నరేందర్‌రెడ్డిని సన్మానించారు.

### గ్రామ కమిటీల ఏర్పాటుకు కసరత్తు

తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి చిలువేరు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. ప్రతి ఒక్కరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మరో పది రోజుల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. పాత అధ్యక్ష, కార్యదర్శులు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో సత్తా చాటుతాంమండలంలో అభివృద్ధి పనులు నాణ్యతగా జరిగేలా కృషి చేయడంతో పాటు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా పనిచేస్తామని సమ్మయ్య గౌడ్ తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను లక్ష్యంగా చేసుకుని పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు.



## పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఆగస్టు 21



నీటిపారుదల ప్రాజెక్టుల పనులకు ఆటంకం లేకుండా చర్యలు పరిహారం, పునరావాస ప్రక్రియలను సత్వరం పూర్తి చేయాలి పెండింగ్ భూసేకరణకు రూ.2,800 కోట్ల విడుదలకు చర్యలు కొత్త ఆయకట్టు సృష్టించేలా భూసేకరణ పనులు పూర్తి చేయాలి జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసం తదితర అంశాలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు .కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు.రైతులకు చెల్లించాల్సిన పరిహారం, పునరావాసానికి సంబంధించిన అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల పనులు సజావుగా కొనసాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ మరియు భూసేకరణ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మడికొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్



సెంట్రల్ జోన్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్, శుక్రవారం సందర్శించారు. ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ పూల మొక్కను అందజేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్



అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు, స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో తరచుగా అధిక సంఖ్యలో నమోదవుతున్న నేరాలు, పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లో ప్రస్తుత పరిస్థితులు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వేణును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీసులు ప్రజల కోసం పనిచేస్తున్నారని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు తప్పనిసరిగా రశీదు అందజేయాలని, ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌లో ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి రాకుండా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



# కేంద్ర నిధులతో పనులు కాంగ్రెస్ నేతల ప్రచారమేంటి

- తట్టెడు మట్టి పోయని ఎమ్మెల్యే రాష్ట్ర నిధులు తీసుకురావాలి
- బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు


**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 21,తరంగాలు :** కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడం సరికాదని బీజేపీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అడుప రాజు విమర్శించారు. సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిదిలి” అన్న చందంగా కేంద్ర నిధులతో జరుగుతున్న పనులకు కాంగ్రెస్ నాయకులు క్రెడిట్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే వాటిని వినియోగించుకుని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలుగా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ చెప్పే మార్పు ఇదేనా అని అడుప రాజు విమర్శలు చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర నిధులు కూడా తీసుకురావాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.తట్టెడు మట్టి పోయని ఎమ్మెల్యే దమ్ముంటే రాష్ట్ర నిధులు తీసుకురావాలన్నారు.ఇకనైనా కేంద్ర నిధులతో




జరుగుతున్న పనులకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం మానుకోవాలి” అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ బీజేపీ శ్రేణులు వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, బీజేపీ నాయకులు పెద్దూరి రాజు, దేవేందర్, రాము, సుంకరి బాబు, కార్తీక్, మహంతు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
శనివారం, 22 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# కోటి ఎకరాల భూ పంపిణీ చేస్తాం

- 2028లో బీసీ సీఎం పక్కా
- రెడ్ల ఓట్లు మాకొద్దు..బీసీల ఓట్లు ఒద్దనే దమ్ముందా
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఫక్తు బీసీల పార్టీ
- దుబ్బాకలో వెలమలకు 25 కిలోల బియ్యం ఎక్కువ
- కత్తెర గుర్తుతో రెడ్లు,వెలమల పార్టీలను కత్తిరిస్తాం
- బిమెదక్ జిల్లాలో టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**మెదక్ ప్రతినిధి , ఆగస్టు 21, తరంగాలు** :కత్తెర గుర్తుతో రెడ్లు,వెలమల పార్టీలను కత్తిరిస్తామని టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని 15 గ్రామాల్లో పార్టీ జెండా గద్దెలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ అధినేతకు జిల్లా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గజమాలలు, పూలమాలలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో తీన్మార్ మల్లన్న పాల్గొని ప్రసంగించారు. ఇదే సభలో పలువురు యువకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరగా, వారికి మల్లన్న పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.సభను ఉద్దేశించి మల్లన్న మాట్లాడుతూ తెలంగాణలో బీసీల రాజకీయ రాజ్యాధికార స్థాపనే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న రెడ్డి,వెలమ దొరల రాజకీయాలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 2028 ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై బీసీ బిడ్డను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ధ్యేయమని ప్రకటించారు.

### బీసీల ఓట్లు... దొరల అధికారమా

దుబ్బాక నియోజకవర్గంలో అత్యధిక ఓటు బలం బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలదేనని, అయినప్పటికీ రెడ్డి,రావులే అధికారాన్ని శాశ్వతంగా తమ చేతుల్లో ఉంచుకున్నారని మల్లన్న మండిపడ్డారు.బీసీలు అందరూ రాజకీయంగా ఐక్యమైతే అధికార మార్పు ఖాయమని పేర్కొన్నారు.

### బీసీల సొంత వేదిక టీఆర్పీ

తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ఇది బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల ఆత్మగౌరవ ఉద్యమమని మల్లన్న అన్నారు. సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం, ఆర్థిక సమానత్వం కోసం టీఆర్పీ పోరాటం చేస్తోందని తెలిపారు.

### కత్తెర గుర్తుతో పెత్తన రాజకీయాలకు కత్తెర

పార్టీ ఎన్నికల గుర్తు కత్తెర బీసీ వృత్తి కులాల జీవన విధానానికి ప్రతీక అని మల్లన్న పేర్కొన్నారు. కత్తెరతోనే దొరల పెత్తన రాజకీయాలకు రాజకీయ ఆపరేషన్ చేయబోతున్నామని తెలిపారు. కష్టజీవుల చెమటతో నిర్మితమైన తెలంగాణలో అధికారమూ వారికే దక్కాలన్నారు.

### భూములు, వనరులపై బీసీలకే హక్కు

రాష్ట్రంలోని భూములు, సహజ వనరులపై బహుజనులకు న్యాయమైన వాటా దక్కాలని మల్లన్న డిమాండ్ చేశారు. కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైన సంపదను ప్రజల ప్రయోజనాలకు వినియోగించే విధానాన్ని తీసుకురావాలని అన్నారు. ఆ విధానం రావాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రావాలని, ప్రజలందరూ ఒక్కటైతే అధికారం మనదేనని స్పష్టం చేశారు1949 ఆగస్టు 15వ తేదీన నాటి నిజాం రాజు ఒక అధికారిక పత్రం ద్వారా ముదిరాజులు, యాదవులు, పద్మశాలీలు, గౌడ్లు తదితర బీసీ వర్గాల పేర్లపై భూములను రాసిపెట్టారని పేర్కొన్నారు. అయితే ఆ పత్రాన్ని కొండా వెంకట రంగారెడ్డి అనే దొంగ దాచిపెట్టడం వల్ల బీసీల భూములు వారి చేతుల్లోకి రాకుండా పోయాయని సంచలన విషయాలు వెల్లడించారు. కోటి ఎకరాల భూమిని రెడ్లు, వెలమలు వంటి వర్గాలు తమ ఆధీనంలో ఉంచుకుని జాగీరులా అనుభవిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు సమానంగా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బీసీ బిడ్డ నీలం మధు కాంగ్రెస్ పార్టీ తరపున మెదక్ ఎంపీగా పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయనపై 5వేల ఓట్లు కూడా లేని రఘునందన్ రావు "దేశం కోసం, ధర్మం కోసం" అంటూ పోటీ చేసి ప్రజలకు మాయమాటలు చెప్పి కొద్దిపాటి ఓట్ల తేడాతో విజయం సాధించారని పేర్కొన్నారు.ఎంపీ ఎన్నికల అనంతరం నీలం మధు భార్య మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేసిన సమయంలో కూడా బీసీలకు అన్యాయం జరిగిందని మల్లన్న తెలిపారు. ఆ ఎన్నికల్లో వెలమ సామాజిక వర్గానికి చెందిన రఘునందన్ రావు, రెడ్డి సామాజికవర్గానికి చెందిన గూడం మహిపాల్ రెడ్డికి ఓటు వేసి బీసీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. కుల వివక్షతో కూడిన ఆలోచనల కారణంగానే బీసీ అభ్యర్థికి ఓటు వేయలేదని, వెలమలంతా,రెడ్లంతా ఒకటై తమ సామాజిక వర్గానికే మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు.దొర వర్గాల నాయకులు తమ అధికారం కోసం ఒక్కటవుతున్నప్పుడు, బీసీలంతా కూడా తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని మల్లన్న అన్నారు. బీసీలు విడిపోయి ఉంటే అధికారంలోకి రాలేరని, ఐక్యతే బీసీల రాజ్యాధికారానికి మార్గమని స్పష్టం చేశారు.

### కార్పొరేట్ దోపిడీపై పోరాటం

విద్య, వైద్య రంగాల్లో కార్పొరేట్ సంస్థలు ప్రజలపై మోపుతున్న భారాలను ప్రస్తావిస్తూ, పేదల హక్కులను కాపాడేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజల డబ్బుతో ఎదిగిన సంస్థలు సామాజిక బాధ్యతను నిర్వర్తించాల్సిందేనని అన్నారు.

### 14 వేల కిలోమీటర్ల పాదయాత్ర

రాష్ట్రవ్యాప్తంగా బహుజన చైతన్యాన్ని విస్తరించేందుకు త్వరలో 14 వేల కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేపట్టనున్నట్లు మల్లన్న ప్రకటించారు. ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ఇన్నేళ్లు రెడ్లు రావులు చేసిన మోసాన్ని ప్రతి ఇంటికి తిరిగి వివరిస్తానని స్పష్టం చేశారు.

### దుబ్బాక నుంచే మార్పుకు నాంది

గతంలో బీసీ నాయకులు ప్రాతినిధ్యం వహించిన దుబ్బాక గడ్డ మరోసారి చరిత్ర సృష్టించబోతోందని మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. 2028 ఎన్నికల్లో దుబ్బాక నుంచి బీసీ బిడ్డ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని, తెలంగాణలో బీసీ రాజకీయాలకు ఇదే ఆరంభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి నగేష్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్,రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ ,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వీరమల్లు అనిల్,జిల్లా నాయకులు చంద్రశేఖర్, నర్సింగ్, భిక్షపతి, గౌతమ్, శ్వేతతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నేరాల నియంత్రణలో వ్యాపారస్తులు భాగస్వాములు కావాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్.



నేరాల నియంత్రణలో వ్యాపారస్తులు భాగస్వాములు కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో నగరానికి చెందిన వ్యాపారస్తులకు శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో ప్రధాన రహదారుల వెంట వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల ప్రధాన కర్తవ్యమని, అయితే ఇంతమంది ప్రజలకు వ్యక్తిగత భద్రత కల్పించడం కష్టసాధ్యమని



అన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు తమ వంతు కృషి చేస్తూనే ఉంటారని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తే సమాజంలో ప్రజలకు మరింత మెరుగైన భద్రత కల్పించడం సాధ్యమవుతుందని తెలిపారు.ఇందులో భాగంగా ప్రతి వ్యాపారస్తుడు రోడ్డుపై జరిగే కార్యకలాపాలు స్పష్టంగా కనిపించే విధంగా నాణ్యమైన ఒకటి లేదా రెండు సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కనీసం 30 రోజుల బ్యాకప్ ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.



వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరోక్షంగా భద్రత కల్పించిన వారవుతారని అన్నారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని, 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా ప్రతి వ్యాపారస్తుడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. సీసీ కెమెరాల నిఘా ఉందని తెలిస్తే నేరస్తులు నేరాలకు పాల్పడేందుకు భయపడతారని తెలిపారు.
అలాగే ప్రధాన రహదారులపై వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులు రోడ్డు ప్?



## వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల



ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ ర వి చ ం ద ర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

## ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీభోర్సే

### వార్తలను తోసిపుచ్చిన టీ సీరిస్

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ–సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ–సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి.